ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 06-09-2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మన జాతి ప్రయోజనాలు ప్రాతిపదికగా మాత్రమే నిర్ణయాలు తీసుకుంటామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.
2. భారత్, అమెరికా దేశాల మధ్య సానుకూలమైన సంబంధాలు ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోది పునరుద్ఘాటించారు.
3. దేశ వ్యాప్తంగా ఈరోజు వినాయక నిమజ్జనం గట్టి ఏర్పాట్ల మధ్య జరుగుతోంది.
4. ఆసియా కప్ హాకీ సూపర్-4 దశలో భారత చైనా జట్లు ఈ రోజు బీహార్ లోని రాజ్ గిర లో తలపడతాయి. అమెరికా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ లో జెన్నిక్ సిన్నర్ పురుషుల సింగిల్స్ ఫైనల్ కి చేరుకున్నారు.

**SITHARAMAN - RUSSIAN OIL**

భారత్, రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు కేవలం జాతి ప్రయోజనాలు ప్రాతిపదికగా మాత్రమే మన దేశం నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె స్పష్టం చేశారు ఒక టీవీ ఛానల్ కు ఇంటర్వ్యూ ఇస్తూ నిర్మల సీతారామన్ రష్యన్ చమురు కానీ ఇంకే ఇతర ఉత్పత్తి కానీ ధరలు సరఫరా మొదలైన అంశాల ప్రాతిపదికన దేశం అవసరాలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే నిర్ణయాలు తీసుకుంటామని ఆమె చెప్పారు. అమెరికా 50% సుంకాలు విధించడంతో ప్రభావితమైన ఎగుమతిదారులకు మద్దతు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలియజేశారు ఆత్మ నిర్భర భారత్ లక్ష్యం కేవలం దేశంతోసే ప్రతి ఒక్కటి ఉత్పత్తి చేయడం మాత్రమే కాదని అనిశ్చితమైన భౌగోళిక వాణిజ్య విధానాల నేపథ్యంలో ఆత్మగౌరవం కాపాడుకోవడం కూడానని నిర్మల సీతారామన్ చెప్పారు.

**[S/B - NIRMLA SITHARAMAN - 25 SECS]**

**NIRMALA SITHARAMAN**

కొత్త వస్తు , సేవల పన్ను ( GST) విధానం పౌరుల వినిమయాన్ని పెంచుతుందని, మూలధన వ్యయంపై ప్రభావం చూపదని అన్నారు. ఈ ఇంటర్వ్యూలో సీతారామన్ మాట్లాడుతూ, అన్ని వస్తువులు, సేవలలో 99 శాతం ఇప్పుడు శూన్య లేదా ఐదు లేదా 18 శాతం బ్రాకెట్‌లో ఉన్నాయ ని అన్నారు. [S/B- **SITARAMAN** ON GST] పెట్రోలియం, ఆల్కహాల్ ఉత్పత్తులు GST పరిధి వెలుపల ఉంటాయని మంత్రి చెప్పారు. 50 శాతం US సుంకాల ద్వారా ప్రభావితమైన ఎగుమతిదారులకు మద్దతు ఇచ్చే చర్యలపై ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థిక మంత్రి తెలియజేశారు. ఇలా ఉండగా, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ విభాగం చైర్‌పర్సన్ సంజయ్ కుమార్ అగర్వాల్ ఆకాశవాణి న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, తదుపరి తరం GST సంస్కరణలు చురుకైన, సాహసోపేతమైన, సమగ్రమైన సంస్కరణలు అని అభివర్ణించారు.

[S/B-CBIC చైర్మన్ సంజయ్ అగర్వాల్ ON GST]

NSD

**REV PM TRUMP STATEMENTS**:

భారత్, అమెరికా దేశాల మధ్య సానుకూలమైన సంబంధాలు ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. రెండు దేశాల మధ్య భవిష్యదభిముఖంగా ఉన్న సమగ్ర , భౌగోళిక వ్యూహాత్మక భాగస్వామ్యం అమలవుతోందని ఆయన చెప్పారు . అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు సోషల్ మీడియాలో స్పందిస్తూ మో డీ... భారత్, అమెరికా సంబంధాల గురించి అమెరికా అధ్యక్షుడు వ్యక్తం చేసిన భావాలు సానుకూలమైన అంచనా పట్ల హర్షం ప్రకటించారు . నిన్న రాత్రి వాషింగ్టన్ లో మీడియాతో మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు భారత్, అమెరికా దేశాల మధ్య ఒక ప్రత్యేకమైన సంబంధం ఉందని రెండు దేశాల మధ్య సంబంధాల గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు . నరేంద్రమోడీ గొప్ప ప్రధానమంత్రి అంటూ ఆయన తాము ఎన్నటికీ మిత్రులు గానే కొనసాగుతామని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అయితే భారత్, రష్యా నుంచి సమురు కొనుగోలు చేయడం పట్ల తాను నిరాశ చెందానని ఆయన అన్నారు. భారత్ తో సంబంధాలను పునర్ నిర్వచించేందుకు సిద్ధంగా ఉన్నారా అన్న మీడియా ప్రశ్నకు సమాధానంగా ట్రంప్ ఈ విషయం చెప్పారు.

**[S/B - FINAL TRUMP -INDO US -13 SECS]**

NSD

**SHIVRAJ SINGH CHOUHAN**

పంజాబ్లో సంభవించిన తీవ్రమైన వరదల వల్ల జరిగిన నష్టం గురించిన సవివరమైన నివేదికను తాను ప్రధాన మంత్రికి సమర్పించనున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు . ఈ సంక్షోభం పెనుసంక్షోభమని అయితే కేంద్ర ప్రభుత్వం పంజాబ్ ను కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందని శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు . రాష్ట్రానికి అన్ని విధాల సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం వలన జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి అంతర్-మంత్రిత్వ కేంద్ర బృందం ( IMCT) నిన్న జమ్మూ కాశ్మీర్లోని రియాసి జిల్లాను సందర్శించింది. ప్రజా సమూహాల ఆధారిత విపత్తు సంసిద్ధతను బలోపేతం చేయాలని , కీలకమైన మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర బృందం సూచించింది. ఈ బృందానికి జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (NDMA) జాయింట్ సెక్రటరీ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ నాయకత్వం వహించారు. ఈ బృందం నిన్న ఉధంపూర్, రియాసిలను, గురువారం కథువా జిల్లాను సందర్శించింది.

NSD

**DAY-MUMBAI---GANESH-IMMERSION.rtf**

పది రోజుల పాటు దేశ వ్యాప్తంగా పందిళ్ళలో పూజలు అందుకున్న వినాయకుడి నిమజ్జనోత్సవం ఈరోజు దేశవ్యాప్తంగా జరుగుతోంది. ఇందుకోసం అన్ని చోట్ల గట్టి ఏర్పాటు చేశారు . అనంత చతుర్దశి సందర్భంగా భక్తులు సంగీతం , నృత్యాలు , ప్రత్యేక పూజలతో గణనాథుడికి వీడ్కోలు పలుకుతున్నారు . మరోపక్క అధికారులు అన్ని చోట్ల విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు నిమజ్జనం కోసం పర్యావరణ అనుకూలమైన ఏర్పాట్లు చేస్తారు. మహారాష్ట్రలో దాదాపు 6,500 విగ్రహాలను కోటి 75 లక్షలకు పైగా ఇంటి నుంచి వచ్చిన వినాయక విగ్రహాలను ముంబైలో నిమజ్జనం చేస్తున్నారు . 65 చెరువులు, 205 ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కృత్రిమ చెరువులు ఈ నిమజ్జనం జరుగుతోంది. భద్రత , ట్రాఫిక్ నిర్వహణ పరిస్థితి కోసం అనేక రకాల ఏర్పాట్లు చేశారు. ముంబైలో గణేశ ఉత్సవం ఈరోజు నిమజ్జనంతో ముగుస్తున్న సందర్భంగా పది వేలకు పైగా సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. లక్షలాది మంది నగరంలో సముద్ర తీరానికి వచ్చి గణపతి బప్పాకి వీడ్కోలు పలుకుతున్నారు. నగరంలో 25,000 మందికి పైగా పోలీస్ సిబ్బందిని భద్రత ఏర్పాట్లలో వినియోగించడంతో పాటు డ్రోన్ల సహాయంతో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. ముంబై పోలీసులు కృత్రిమ మేధస్సును ఉపయోగించి గణపతి నిమర్జనోత్సవంలో రద్దీ నిర్వహణ చేయనున్నారు . ఊరేగింపులను జాగ్రత్తగా గమనిస్తారు. నిమజ్జనం అనంతరం ఒడ్డుకి కొట్టుకొని వచ్చిన విగ్రహాలను వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేయడం పైన అధికారులు నిషేధం విధించారు . 538 మంది లైఫ్ గాడ్ సిబ్బందిని కూడా

నిమజ్జనం జరిగే చోట్ల నియోగించారు. సముద్రంలో ఈ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు , ప్రమాదాలు జరగకుండా కోస్ట్ గార్డ్ నుంచి కూడా సహాయం తీసుకుంటున్నారు.

NSD

## BIHAR PITRUPAKSHA MELA

మహాలయ పక్షాల ప్రారంభం సందర్భంగా పంచ ప్రఖ్యాత పితృపక్షమేళ మహా సంగం 2025 ఈరోజు బీహార్ లోని గయా లో ప్రారంభమవుతుంది. పితృదేవతలకు నివాళి అర్పించేందుకు ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఈరోజు గయా చేరుకుంటున్నారు . కేంద్ర మంత్రి జీత న్ రామ్ మాంఝీ ప్రపంచ ప్రఖ్యాత మేళాను ఈ సాయంత్రం ప్రారంభిస్తారు. పితృపక్ష మేళ ఈ ఏడాది సెప్టెంబర్ ఆరో తేదీ నుంచి21వ తేదీ వరకు జరుగుతుంది. విష్ణుపాద దేవ ఘాట్ వద్ద ఇతర వద్ద ప్రజలు తమ పితృదేవతల కోసం తర్పణాలు చేస్తారు. చిల్లప్పల నా యంత్రాంగం విస్తృతంగా ఏర్పాట్లు చేయడంతో పాటు శాంతిభద్రతల నిర్వహణ ట్రాఫిక్ నిర్వహణ మొదలైన వాటికోసం అనేక చర్యలు తీసుకుంది . 17 సూపర్ జోన్లు, 43 జోన్లు, 3224 సెక్టార్లుగా ఆ ప్రాంతాన్ని విభజించి ప్రతి జోన్ కు జిల్లా కలెక్టర్లు పోలీస్ అధికారులు మహిళా మేజిస్ట్రేట్ లో మహిళా పోలీస్ అధికారులు భద్రత సిబ్బందిని వినియోగించారు. ఈరోజు గోదావరి చెరువు వద్ద దర్పణాలు విడిచిపెడతారని అనంతరం 21వ తేదీ వరకు పిండ ప్రదానాలు తర్పణాలు అనేక చోట్ల కొనసాగుతాయని గయ జిల్లా కలెక్టర్ శశాంక్ శుభాంకర్ తెలియజేశారు. ఒకేసారి 40 వేల నుంచి 50 వేలమంది కలిసి ఒకే ప్రదేశంలో తర్పణాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తారు. అనంతరం విష్ణుపాద ఆలయంలో దర్శనం కోసం భక్తులు బయలుదేరి పెడతారు.

NSD

### THAILAND PRIME MINISTER:

మారిషస్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గులం ఈ నెల 9 నుండి ఎనిమిది రోజుల పాటుమన దేశంలో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా , ప్రధాన మంత్రి రామ్‌గులం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమవుతారు. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో చర్చలు జరుపుతారు.

NSD

## MEN'S ASIA CUP HOCKEY

పురుషుల ఏషియా కప్ హాకీ టోర్నమెంట్  సూపర్ ఫోర్ స్టేజి మ్యాచ్ ఈ సాయంత్రం భారత చైనా దేశాల మధ్య బీహార్లో జరుగుతుంది. సాయంత్రం 7:30 కి ఈ మ్యాచ్ జరుగుతుంది. ఒక విజయం , ఒక డ్రవతోభరత పాయింట్స్ పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

NSD

**US OPEN:**

US ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ లో జన్నిక్ సిన్నర్ పురుషుల సింగిల్స్ ఫైనల్ కి చేరుకున్నారు. కెనడాకి చెందిన ఫెలిక్స్ ఆగర్-ఆలియాస్సిమ్ పై నాలుగు సెట్లలో విజయం సాధించారు.

NSD

Union Finance Minister Nirmala Nirmala has said that India will continue purchasing Russian oil, stressing that decisions will be guided solely by national interest. In an interview to a TV channel, Ms Sitharaman said, whether it is Russian oil or anything else, the government will take a call based on what suits the needs of the country in terms of rates and logistics.

**[(S/B - NIRMLA SITHARAMAN - 25 SECS]**

The Minister informed, government is working on measures to support exporters who are impacted by the 50 per cent US tariffs. She said, the objective of Atmanirbhar Bharat was not only about producing everything in the country, but also about self-respect in the face of uncertain global trade policies.

**<><><>**

US President Donald Trump has said, India and the United States have a special relationship and there's nothing to worry about the ties between the two countries. President Trump was talking to media persons in Washington last night. Mr Trump, however, said, he is disappointed that India will be buying oil from Russia. He was responding to a media query on whether he is ready to reset relations with India.

**[(S/B - FINAL TRUMP -INDO US -13 SECS ]**

**<><><>**

Union Agriculture Minister Shivraj Singh Chouhan has said that he will submit a detailed report of the losses due to floods in Punjab to the Prime Minister. In a social media post, he said the crisis is immense, but the Central Government will leave no stone unturned to take Punjab out of it. Mr Chouhan assured full support from the Centre to the state.

**<><><>**

The ten-day long Ganesh Chaturthi festival will culminate today with the immersion of Lord Ganesh's idols across the country on the occasion of Anant Chaturdashi. Devotees will bid farewell to the deity amid grand processions, music, and prayers, while authorities have arranged elaborate security and eco-friendly measures for the immersions. In Maharashtra, around 6,500 Sarvajanik idols and nearly one crore 75 lakh household Ganpatis will be immersed in Mumbai at 65 natural water bodies and 205 specially created artificial ponds. The city administration, along with Mumbai Police, has made elaborate arrangements for security, traffic management, cleanliness, and eco-friendly immersions.

**<><><>**

Thailand's parliament has chosen business tycoon Anutin Charnvirakul as the country's prime minister. He is the third Prime Minister elected in last two years. He replaced Paetongtarn Shinawatra, who was ousted by the Constitutional Court last week for ethical violations linked to her handling of the border

dispute with Cambodia.

**<><><>**

India will take on China in Super Four stage match of Men's Asia Cup Hockey at Rajgir in Bihar this evening. This match will be played at 7:30 PM. With one win and one draw, Indian team is at the top of the Super Four stage points table accumulating four points.

**<><><>**

In tennis, Italy’s Jannik Sinner powered into the US Open men’s singles final with a commanding four-set victory over Canada’s Felix Auger-Aliassime. Displaying mechanical precision and relentless focus, Sinner closed out the match 6-1, 3-6, 6-3, 6-4. He will now face Spain’s Carlos Alcaraz in a much-anticipated final.In the women’s singles, Amanda Anisimova of the United States booked her place in the final with a gritty comeback win over Japan’s Naomi Osaka. Anisimova triumphed 6-7, 7-6, 6-3 in a thrilling semi-final clash. She will now challenge defending champion Aryna Sabalenka of Belarus, who earlier overcame Jessica Pegula of the US in straight sets.